క్లుప్తంగా

నృసింహుడిని దర్శించుకున్న ప్రభుత్వ విప్


ఆలయంలో పూజలు చేస్తున్న విప్

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం పక్షాన సాధారణ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదాలు అందజేశారు.

ఏజీపీకి ఎమ్మెల్సీ సన్మానం


ఓంప్రకాశ్‌ను సన్మానిస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలజోన్: జగిత్యాల కోర్టు ఏజీపీగా నియమితులైన సీనియర్ న్యాయవాది ఓం ప్రకాశ్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. అలాగే, జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి, సీనియర్ న్యాయవాదులు బండ భాస్కర్ రెడ్డి, సంత కిషన్ రెడ్డి, ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ-సేవా కేంద్రం ప్రారంభం


ఈ-సేవా కేంద్రం ప్రారంభిస్తున్న సివిల్ జడ్జి

ధర్మపురి: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో మంగళవారం చీఫ్ జస్టిస్ ఆఫ్ తెలంగాణ అలోక్ ఆరాదే వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్ రిబ్బెన కట్ చేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రౌతు రాజేష్, ఉపాధ్యక్షుడు రామడుగు రాజేశ్, బందెల రమేశ్, ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన


భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఇబ్రహీంపట్నం: గోదావరిపై నిర్మించిన సదర్ మాట్ బ్యారేజీ నిర్మాణంలో కోల్పోయిన భూములను మంగళవారం తహసీల్దార్ ప్రసాద్, సర్వేయర్ గంగనర్సయ్య రైతులతో కలిసి పరిశీలించారు. సదర్‌మాట్ బ్యాక్ వాటర్‌తో 21 మంది రైతులకు చెందిన 16.37 ఎకరాల భూమి ముంపునకు గురవుతోందని, ఏపీ రైతులకు చెందిన ఎన్ని ఎకరాల భూములు ముంపునకు గురి అవుతున్నాయో పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేశ్, సర్వేయర్ గంగనర్సయ్య, ఇరిగేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నృసింహుడి సన్నిధిలో ఎడ్యుకేషన్ డైరెక్టర్


స్వామివారి చిత్రపటం అందిస్తున్న శ్రీనివాస్

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని మంగళవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి శివకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రోట్టె శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాలు బహూకరించారు.

ద్విచక్ర వాహనం చోరీ

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆస్పత్రి వద్ద అనిల్ అనేవ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు పట్టణ ఎస్సై గీత తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అనిల్ ఈనెల 18న పావని కంటి ఆస్పత్రి వద్ద పార్కింగ్ చేసి ఆస్పత్రికి వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని దొంగలు ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న డీఆర్డీఏ పీడీ రఘువరన్


భూషణ్‌రావుపేటలో ముస్తాబైన చర్చి


రేచపల్లిలో ముస్తాబైన చర్చి మందిరం

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ రఘువరణ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్, పొలాస, జాబితాపూర్, బావోజిపల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలకు ఆయా గ్రామాల్లోని చర్చీలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

మల్యాల: మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం అధికారులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ నీతా, ఆర్ఐ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన చర్చీలు..

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో కిస్మస్ వేడుకలకు చర్చీలను ముస్తాబు చేశారు. బుధవారం చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి.

పెగడపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి క్రైస్తవులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఇందులో భాగంగా చర్చిల్లో అలంక రణాలు చేసి ముస్తాబు చేశారు. .

కథలాపూర్: మండలంలో క్రిస్మస్ వేడుకలకు చర్చీలల్లో ప్రత్యేక అలంకరణలు మంగళవారం చేశారు. మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, తాండ్ర్యాల గ్రామాల్లోని చర్చీలను క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నిబంధనలకు నీళ్లు



జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని మినీస్టేడియం పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎదురుగా ఓ బహుళ అంతస్తుల భవంతి నిర్మిస్తున్నారు. ఓ వైపు భవన నిర్మాణ పనులు సాగుతుండగానే అందులో ప్రైవేట్ పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారు. పార్కింగ్‌కు ఉపయోగించాల్సిన ఏరియాలో గదులు నిర్మించి క్లాసులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. బల్దియా, విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: రాము, డీఈవో 7995087619
చిరంజీవి, మున్సిపల్ కమిషనర్, జగిత్యాల సెల్ నంబర్: 9849905877

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

పట్టణంలో వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న డ్రైయినేజీ మురికితో ముప్పాల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు, చింతకుంట చెరువు, లింగం చెరువులు కలుషితమవుతున్నాయన్నారు. పట్టణంలో భూగర్భ డ్రైయినేజీ అవసరమని, మురికినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు దిశగా ముందుకెళ్తున్నామన్నారు. జగిత్యాలను అమృత్-2 ప్లాన్ కింద ప్రతిపాదించి భూగర్భ డ్రైయినేజీ ఏర్పాటు చేసేలా చూస్తున్నామన్నారు. జగిత్యాలకు నవోదయ కేంద్రీయ, బీర్‌పూర్‌లో ఏకలవ్య పాఠశాల, కృషి విజ్ఞాన కేంద్రం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌లు మంజూరయ్యాయని, త్వరలోనే వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, తహసీల్దార్లు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

అమిత్‌షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంగళవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, జాన్, బిక్షపతి, బాలముకుందం, లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, ప్రకాశ్ పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

బల్దియాకు కేటాయించిన వార్డు అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎంపికైన 48 మంది వార్డు ఆఫీసర్లను మంగళవారం ఎమ్మెల్యే అభినందించారు. మంగళవారం పట్టణంలోని పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

రాయికల్: అల్లీపూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని మంగళవారం అల్లీపూర్, సింగరావుపేట గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిశారు. మండలం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

'అమిత్‌షా రాజీనామా చేయాలి'

ధర్మపురి: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ డిమాండు చేశారు. ధర్మపురిలో అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం సాయంత్రం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దళితులతో పాటు బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూస్తున్న అమిత్‌షా లాంటి వారిని మంత్రి పదవి నుండి తొలగించాలని, యావత్ భారత జాతికి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హోంమంత్రి క్షమాపణలు చెప్పాలి


తహసీల్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న నాయకులు

జగిత్యాల: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని, అంబేడ్కర్‌ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి శంకర్ అన్నారు. మంగళవారం తహసీల్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, సంపత్‌కుమార్, తిరుపతి, ప్రశాంత్ పాల్గొన్నారు.

న్యాయవాదులకు డైరీలు అందజేత

జగిత్యాలజోన్: జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులకు 2025 కోర్టు డైరీలను మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ డైరీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోర్టుల వివరాలతో పాటు న్యాయవాదుల ఫోన్లు నెంబర్లు కూడా అందుబాటులో ఉంటాయి. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూమి రమణకుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

దేహ ధారుడ్యానికి వ్యాయామం తప్పనిసరి


ఓపెన్ జిమ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్లరూరల్: దేహ ధారుడ్యానికి వ్యాయామం తప్పనిసరని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని ఐలాపూర్‌లో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్, జెడ్పీ నిధులతో నిర్మించిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌ను విద్యార్థులు, యువతీ, యువకులు, ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు పాల్గొన్నారు.అనారోగ్యంతో బాధపడున్న మహిస్, వంగ మల్లేశం, నర్సు చికిత్సకు అవసరమయ్యే ఎల్ఓసీలను ఎమ్మెల్యే సంజయ్ అందజేశారు.

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 56 మంది లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు మంత్రి సీతక్కకు లేదు'

పెగడపల్లి: సినిమాలకు జాతీయ అవార్డులు ఇచ్చే విషయంలో కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు మంత్రి సీతక్కకు లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సినిమాలు కేవలం వినోదాన్ని పంచడానికే గాని నటనను నిజ జీవితానికి అన్వయింప జేయడం సరికాదన్నారు. ఆరు గ్యారంటీలు అమలు విషయంలో ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు అల్లు అర్జున్ విషయం ప్రస్తావిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, చింతకింది అనసూర్య, మోహన్‌రెడ్డి, కొత్తూరి బాబు పాల్గొన్నారు.

• పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్: ప్రధానమంత్రి జీవన బీమా యోజన, ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్‌బ్యాంక్ ఎఫ్ఎల్‌సీ కోట మధుసూదన్ అన్నారు. రాయికల్ మండలం మూటపల్లిలో శనివారం బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలతో డబ్బు కోల్పోతే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబరు 1930 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రాయికల్ యూబీఐ మేనేజర్ నరేశ్, కార్యదర్శి దేవదాస్, వీవోఏ రమ, బీసీ పాయింట్ నిర్వాహకురాలు దివ్య పాల్గొన్నారు.

• వరి కొయ్యలు కాల్చితే భూమికి నష్టం

సారంగాపూర్: రైతులు వరి కొయ్యలను కాల్చితే నష్టం జరుగుతుందని ఏవో ప్రదీప్‌రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చితే భూమి సారం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. బయోచారు (నల్ల బొగ్గు)ను పొలాల్లో విరివిగా ఉపయోగించాలని, భూమి సారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేష్, పీఏసీఎస్ సీఈవో శివ, రైతులు పాల్గొన్నారు.

• అంతర్జాతీయ పోటీలకు విద్యార్థి ఎంపిక

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రానికి చెందిన కరాటే విద్యార్థి ఆలకుంట్ల విశ్వంత్ అంతర్జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్‌కు ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ మాస్టర్ తెలిపారు. వచ్చే నెల 18 నుంచి 22వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న 50వ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్, టోర్నమెంట్‌లో ఆ విద్యార్థి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

• ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

మల్యాల: ఆరేళ్లుగా కొత్త పింఛన్లు ఇవ్వడం లేదని, వెంటనే ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, అసెంబ్లీలో అల్లు అర్జున్ మీద చర్చించడం కాదు, ఆసరా పింఛన్లపై చర్చ పెట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తక్కళ్లపల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లేశం, మల్లికార్జున్, మారుతి, వినోద్, మానిక్, భరత్, గవాస్కర్ పాల్గొన్నారు.

• ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కథలాపూర్: మండలంలోని బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామశివారుల్లోని వాగుల్లో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ వినోద్ తెలిపారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా ఆరు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తహసీల్దార్ పేర్కొన్నారు.

• బీర్‌పూర్ జాతరలో వస్తువుల అమ్మకాలకు బహిరంగ వేలం

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతరలో వివిధ వస్తువుల అమ్మకాలు, ప్రసాదాల అమ్మకాల కోసం జనవరి 2న బహిరంగ వేలం, సీల్డు టెండర్లు వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఫిబ్రవరి 7 నుంచి 19 వరకు జరిగే శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో ప్రసాదాలు, కొబ్బరి కాయలు, ఇతర సేవలతో పాటు, వివిధ రకాల వస్తువులను అమ్ముకోవడానికి సీల్డు టెండర్లు, బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

• దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ పోటీ పరీక్షలకు గ్రూప్-1,2,3,4, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ పరీక్షలకు అర్హులైన మైనార్టీ నిరుద్యోగుల కోసం ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమాధికారి చిత్రు తెలిపారు. దరఖాస్తులు వచ్చేనెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 120 రోజులు కోచింగ్ ఉంటుందని చెప్పారు. దరఖాస్తు ఫారంలు కలెక్టరేట్‌లోని సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

• వాల్మీకి ఆవాసానికి విరాళం

జగిత్యాల: సేవ భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసానికి మంగళవారం బచ్‌పన్ స్కూల్ నిర్వాహకులు రూ.11 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో సమత, నవీన్, జీవన్‌రెడ్డి, సంపూర్ణచారి పాల్గొన్నారు.

• అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస గ్రామానికి చెందిన అడెల్లి గంగారాం ఇల్లు ఇటీవల ప్రమాదంలో దగ్ధం కాగా ఇంట్లోని నిత్యావసర వస్తువులు, బట్టలు అన్ని కాలిపోయాయి. జగిత్యాల అభయహస్తం సభ్యులు మంగళవారం రూ.12 వేల విలువ గల నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, కొంత నగదు అందజేశారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు


ప్రొసీడింగ్ పత్రాలు అందిస్తున్న నర్సింగరావు

కోరుట్ల రూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలను సందర్శించి, రూ. 13 లక్షల నిధుల మంజూరు పత్రాలను హెచ్‌ఎం హరివర ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యం రావు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారిని నియమించాలని వినతి

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని పశువైద్యశాలలో వైద్యాధికారి లేకపోవడంతో పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వైద్యాధికారిని నియమించాలని మంగళవారం కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావుతో కలిసి కలెక్టర్‌కు విన్నవించారు. అలాగే డబ్బా గ్రామంలో ఎస్సీ కాలనీలో మురికి కాలువ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేయాలని కోరారు. పశు వైద్యాధికారిని నియమిస్తానని ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్, డబ్బా మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు రాజేశ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్దండిలో శ్రీ రాజరాజేశ్వర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రూ. 3.5 లక్షల నిధులు మంజూరు చేశారు. మంగళవారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతాంగి వెంకటేశ్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్ సాగుతో తగ్గనున్న పెట్టుబడి


సాగును పరిశీలిస్తున్న ఏవో లావణ్య

మల్లాపూర్: డ్రమ్‌సీడర్ సాగుతో రైతులకు పెట్టుబడి తగ్గి ఆదాయం పెరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి లావణ్య అన్నారు. మండలంలోని గుండంపల్లిలో పాలెపు గంగారెడ్డి పొలంలో డ్రమ్‌సీడర్ పద్ధతి ద్వారా వరిసాగును రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రైతులు సాధారణ పద్ధతిలో సాగు చేయడం ద్వారా పెట్టుబడి అధికమవడంతో పాటు దిగుబడి తక్కువ అవుతుందన్నారు. ఈ పద్ధతి రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో రైతులు గంగారెడ్డి, జీవన్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

అటవీ భూముల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

మెట్‌పల్లిరూరల్: మండలంలోని పాటిమీది తండా శివారులో అటవీ భూముల్లో అక్రమంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంపై మెట్‌పల్లి మండల విద్యుత్ ఏఈ అజయ్ మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోమవారం విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. వీటికి విద్యుత్ కనెక్షన్ సరఫరా ఉందని, స్తంభాల ఏర్పాటుకు ఎవ్వరూ దరఖాస్తు చేసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల సమ్మె జయప్రదం చేయాలి

జగిత్యాల: ఈనెల 27, 28 తేదీల్లో గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం టీపీవో కార్యాలయంలో నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు జరిగే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, సత్తయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి విపక్షాలు సహకరించాలి

మల్లాపూర్: రాష్ట్ర అభివృద్ధికి విపక్షాలు సహకరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తుంటే బీఆర్ఎస్, బీజేపీలు అడ్డుపడుతున్నాయన్నారు. గంగపుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే గంగపుత్ర కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర యువజన సంఘం మండల అధ్యక్షుడు తోకల రాజు, మొగిలిపేట గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం కోసం ఒప్పందం

జగిత్యాల: వృక్షశాస్త్ర విభాగంలో వచ్చిన మార్పులు, నూతన సాంకేతిక ప్రక్రియల మానవ వనరుల వినియోగం లాంటివి విద్యార్థుల్లో నూతన నైపుణ్యం పెంపొందించడం కోసం ఎస్సారార్ కళాశాలతో ఒప్పందం చేసుకున్నట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. ఈ ఒప్పందంతో ఫ్యాకల్టీ ఎక్చేంజ్ ప్రోగ్రాం, బోధన కళాశాలల అధ్యాపకులతో విద్య మరింత బలోపేతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, నరేశ్, పడాల తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం

ధర్మపురి: నిరుపేద యువతి వివాహానికి ధర్మపురి లయన్స్‌క్లబ్ సభ్యులు రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని బూరుగుపల్లె గ్రామానికి చెందిన కుంట సత్తన్న జయ దంపతుల కుమార్తె వివాహం శుక్రవారం జరిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేదని తెలుసుకొని మంగళవారం లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ధర్మపురి మండల లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప అష్టదశ కలశ పడిపూజ

కోరుట్ల: పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ దుర్గాదేవి ఆలయం ఆవరణలో సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి అష్టదశ కలశ మహా పడిపూజ స్థానిక కౌన్సిలర్ పెండెం గణేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనలు, కీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూజారి రాము శర్మ, భక్తులు పాల్గొన్నారు.

శతచండీ మహాసుదర్శన నారసింహ యాగం

మెట్‌పల్లిరూరల్: మండలంలోని వేంపేట శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో నేటి నుంచి శత చండీ మహా సుదర్శన నారసింహ యాగ కార్యక్రమాలు జరగనున్నాయి. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విశేష పూజలు నిర్వహించనున్నారు. దీనికి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.